


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 321 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 2 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## తిరుపతి చేరుకున్న పవన్ కళ్యాణ్

- సెక్యూరిటీ సమస్యతో రోడ్డు మార్గాన తిరుమలకు చేరిక






**అమరావతి,అక్షర విజేత,**

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ వ్యవహారం నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్ష విరమణ కోసం తిరుమల చేరుకున్నారు. అయితే ఆయన పర్యటనలో స్వల్ప మార్పులు చోటుకున్నాయి. ముందుగా అనుకున్న ప్రకారం పవన్ అలిపిరి చేరుకుని మెట్ల మార్గంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవాల్సి ఉంది. అయితే ఉపముఖ్యమంత్రి కాలిబాటన తిరుమలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సెక్యూరిటీ సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గానే తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతి పద్మావతి అతిథి గృహానికి పవన్ కళ్యాణ్ వెళ్లినట్టు నేతలు చెబుతున్నారు. శ్రీవారి మెట్ల మార్గం గుండా తిరుమలకు వెళ్లే అవకాశం ఉంది. తిరుమలలో గాయత్రి సదన్‌లో రాత్రికి బస చేయనున్నారు. బుధవారం శ్రీవారిని పవన్ దర్శించుకోనున్నారు. రోజంతా ఆయన తిరుమలలోనే ఉండనున్నారు. దీక్ష విరమించిన తరువాత గురువారం సాయంత్రం తిరుపతిలో నిర్వహించనున్న వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ పాల్గొననున్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్షలో ఉన్నారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష తీసుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్షను విరమించ నున్నట్టు ఇదివరకే ప్రకటించారు. కానీ భద్రత కారణంగా ఆయన మెట్ల మార్గంలో వెళ్లలేకపోయారు. దీంతో షెడ్యూల్ కంటే గంట ముందే రేణిగుంట విమానాశ్రయానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేరుకున్నారు.ఇదిలా ఉండగా... శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమలలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వాడినట్టు నిర్ధారణ కావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

జత్వానీ కేసులో ఐపిఎస్‌ల

## బెయిల్ పిటిషన్

- హైకోర్టులో విచారణ



**తిరుపతి అక్షర విజేత,**

ముంబయి సినీనటి కాదంబరీ జత్వానీ కేసులో ఐపీఎస్‌లు, ఏసీపీ, సీఐ ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల తరఫు వాదనలు ముగిశాయి. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది. అడ్వొకేట్ జనరల్ ఎల్లుండి వాదనలు వినిపించనున్నారు. మరో వైపు ఈ కేసులో రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా పడింది.

## తిరుమల లడ్డూ వ్యవహారం

- తాత్కాలికంగా సిట్ దర్యాప్తు నిలిపివేత

సుప్రీంలో విచారణేశ కారణం: డిజిపి



2

తిరుపతి లడ్డూపై

## సిబిఐ విచారణ

- సుప్రీంలో పిటిషన్ వేసిన కెఎ పాల్



**అమరావతి,అక్షర విజేత,**

తిరుపతి లడ్డూ వివాదంపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తిరుపతి లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని,

2

## నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

- త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ
- హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,అక్షర విజేత,**

ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రకటించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక పక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక పక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు. 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ (సివిల్)-3580, కానిస్టేబుల్ -2520 పోస్టుల భర్తీకి సంబంధించిన పక్రియ వాయిదా పడింది. కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత




సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని, తద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ వంద మంది హోంగార్డులను తదుపరి దశకు అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి రిక్రూట్‌మెంట్ పక్రియను గత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా నిలిపివేసింది. విషయం కూటమి ప్రభుత్వం దృష్టికి రావడంతో న్యాయ సలహా

2లో

# నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్



తీసుకొని, ఈ రిక్రూట్మెంట్ పక్రియలో రెండవ దశను వెంటనే పున: కొనసాగించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి రెండవ దశ అప్లికేషన్ ఫారం నింపడానికి, భర్తీ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు (బసూశి.జూ.ఐనీల.తిని) వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించార. రెండవ దశలో ఉత్తీర్ణులైన వారికి మూడవ దశ ప్రధాన పరీక్ష జరుగుతుందని ఆమె వివరించారు.

# తిరుపతి లడ్డూపై సిబిఐ విచారణ

తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. 740 మంది క్యాథలిక్స్ కోసం వాటికన్ ప్రత్యేక దేశంగా ఉందని.. కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుమల తిరుపతిని యూనియన్ టెర్రిటరీగా చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. లడ్డూ కల్తీ వివాదంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు 100 రోజుల పాలన వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకు ముఖ్యమంత్రి ఈ లడ్డూ వివాదం తీసుకొచ్చారని విమర్శించారు. జూలై నెలలో నివేదిక వస్తే సెప్టెంబర్‌లో దీని గురించి మాట్లాడారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు వంటి నేతలు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడు తున్నారన్నారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న కేసులో మధ్యంతర ఉత్తర్వులు కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. బాబు, పవన్ టీటీడీ లడ్డూ గురించి మాట్లాడకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరానని తెలిపారు. కల్తీ జరగకుండానే జరిగిందని చెబుతూ ప్రజల్లో, భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. వందల కొద్దీ భవంతులను ఎలాంటి నిబంధనలు, పద్ధతులు పాటించకుండా కూల్చేస్తున్నారని.. ఇదే విషయాన్ని సోమవారం హైకోర్టు కూడా చెప్పిందన్నారు. నేను మొదట భారతీయుడిని. హిందువుగా పుట్టాను. క్రైస్తవ మతాన్ని ఆచరిస్తాను. నాకు మతాల కంటే ముందు మానవత్వం ముఖ్యం. పవన్ కళ్యాణ్ మొన్ననేమో ఆయన తను బాప్టిజం తీసుకున్నా, ఇజ్రాయెల్ సందర్శించా అన్నాడు. ఒకసారి ముస్లిం మతం మంచిది అన్నాడు. ఇప్పుడేమో సనాతన ధర్మం అంటూ ఊగిపోతున్నాడు. టీటీడీ లడ్డూ నేను తినను. జిలేబీ తినను. నేను ఎప్పుడూ వెళ్లి పూజ చేసింది లేదు. చర్చికి వెళ్ళలేదు. మసీదుకు వెళ్ళలేదు. గుడికి వెళ్ళలేదు. నేను మత మౌఢ్యంతో లేను. అన్ని మతాలను గౌరవిస్తాను. చర్చిల మీద ప్రభుత్వ పెత్తనం లేదు. అలాంటప్పుడు ఆలయాల మీద పెత్తనం దేనికి అని నేను ఎప్పుడూ ప్రశ్నిస్తూ ఉన్నాను అని వెల్లడించారు. ప్రజాస్వామ్య దేశం మనది. ఇక్కడ ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛ ఉందన్నారు. లడ్డూ వివాదంతో టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని... అన్నారు. లడ్డూ వివాదం ద్వారా హిందువులకు, క్రైస్తవులకు మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం జరుగుతుందని.. దీన్ని ఆపాలన్నారు. అందుకే సుప్రీంకోర్టు నుంచి గ్యాగ్ ఆర్డర్ కోరుతున్నట్లు కేఏ పాల్ పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూ వ్యవహారం

**తిరుపతి అక్షర విజేత,**



తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.. లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.. మరోవైపు సుప్రీంకోర్టులో సైతం విచారణ జరుగుతోంది.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుంది. కల్తీ నెయ్యి వివాదంపై సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీం కోర్టులో విచారణ జరుగు తున్న నేపథ్యంలో ఈనెల 3వరకు సిట్ దర్యాప్తు నిలిపివేస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కాగా.. సోమవారం లడ్డూ వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలని వైవీ సుబ్బారెడ్డి తరపు లాయర్లు వాదించారు. దీనిపై అభిప్రాయం చెప్పాలని కేంద్రాన్ని ఇప్పిటికే కోర్ట్ కోరింది. గురువారం మధ్యాహ్నం దీనిపై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సిట్ విచారణను తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. వాస్తవానికి దర్యాప్తు ఆపాలని కోర్టు ఆదేశించలేదు. కానీ ప్రభుత్వ తరపు లాయర్ల సూచన మేరకు సిట్ విచారణ 3వ తేదీ వరకూ నిలిపివేస్తున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. కేసు విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందని.. సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఈ కేసు ఉన్న నేపథ్యంలో ఎక్కవ వివరాలు చెప్పలేమని తెలిపారు. అయితే ఇప్పటిదాక సిట్ క్షేత్రస్థాయిలో కొంతమేర దర్యాప్తు చేపట్టింది.

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ

### - స్వదేశీ ఉద్యమం కోసం పరితపించిన గాంధీ
### - గ్రామీణ వికాసానికి గాంధీ మార్గమే శరణ్యం
### వదేశీయులు సైతం గాంధీమార్గంపై ఆసక్తి

**న్యూఢిల్లీ,అక్షర విజేత,**



స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ విధానంతోనే దేశం స్వయంసమృద్ధం కావాలనే గాంధీజీ ఆకాంక్షకు అనుగుణంగా చాలాకాలం తర్వాత మనం వేసిన అడుగులు సత్ఫలితాలనిస్తున్నాయి. నేడు ప్రజల్లోనూ స్వదేశీపై అవగాహన పెరుగు తుండటం ఎంతో హర్షణీయం. మన గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలి. ఈ బృహత్ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 'పరిశుభ్ర భారతం' (స్వచ్ఛ భారత్) వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల గ్రామాలు, నగరాలు శుభ్రంగా తయారవుతున్నాయి. గ్రామీణ సంస్కరణల్లో పరిశుభ్రతకు స్థానం లేకపోతే మన గ్రామాలు చెత్తబుట్టల్లా మిగిలిపోతాయని గాంధీ చెప్పేవారు. గ్రామీణ పరిశుభ్రత ప్రజాజీవనంలో అవిభాజ్యం. ఇది అవసరమేగానీ, ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టం. ఇందుకోసం మనం కఠోరంగా శ్రమించడమే గాక అపరిశుభ్రత నడుమ జీవించే మన చిరకాల అలవాటును త్యజించి తీరాలి. ఇక పల్లెల తరహాలోనే పట్టణాల పరిశుభ్రత గురించి కూడా గాంధీజీ ఆలోచించేవారు. ఈ విషయంలో నగరాల పరిశుభ్రతకు పవిత్రతను ఆపాదించే పాశ్చాత్య దేశాల నుంచి మనం నేర్చుకోవచ్చునని, ఆయన చెప్పేవారు. ఈ విధానాన్ని మనమింకా అలవరచుకోవాల్సి ఉంది. గాంధీజీ ప్రబోధాలు అజరామరం. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరీక్షించి నిర్ధారించుకున్న తర్వాతే జాతిపిత వాటిని బోధించడం ఇందుకు కారణం. స్థల,కాలాలతో నిమిత్తం లేకుండా ఆయన ప్రబోధాలు నిత్యం అనుసరణీయాలు. ఆ మేరకు గాంధీమార్గం అత్యుత్తమం.. అత్యంత శాశ్వతమని ప్రపంచం గ్రహిస్తోంది. యుద్ధాలు జరుగుతున్నకాలం. బాంబులతో జనాలను లేకుండా చేస్తున్న రోజులు. బాంబు దాడులతో దేశాలన్నీ అతలాకుతలం అవుతున్నాయి. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధాల ప్రభావశీలత ఎంతటిదో నేడు ప్రపంచమంతటా రుజువైంది. సముద్రమంతటి విశాలమైన ఆయన ఆలోచనా దృక్పథం సాయంతో విశ్వ జనావళి తమ సమస్యల చిక్కుముడులను విప్పు కుంటోంది. ఆయుధ పోటీ నడుమ చిక్కుకుపోయిన ప్రపంచం ఈనాడు గాంధీ సిద్ధాంతంపై గాఢమైన విశ్వాసం ప్రదర్శిస్తోంది. యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించజాలవని ప్రజలు అర్థం చేసుకోక తప్పని పరిస్థితి నేడు ఏర్పడింది. ప్రపంచంలో హింసాత్మక విప్లవాలు ఏ మార్గాన్నీ చూపలేకపోయాయి. అనివార్యంగా అనుసరించదగిన అత్యుత్తమ మార్గం సత్యాగ్రహం, అహింసేనని కాలమే స్పష్టంగా నిరూపించింది. తదనుగుణంగా భిన్నాభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేయడానికి ప్రత్యామ్నాయ, మానవీయ మార్గం ఒకటి ఉందని విశ్వ మానవాళి, వ్యవస్థలు లేదా దేశాలు విశ్వసిస్తుండ టం తిరుగులేని వాస్తవం. గాంధీజీ ఆలోచనలోని ఔచిత్యం కాలంతోపాటు ముందుకు సాగుతోంది. ప్రస్తుతకాలంలో పర్యావరణ పరిరక్షణ అనేది అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రాధాన్య సమస్యగా పరిణమించింది. పర్యావరణ పరిస్థితులు దిగజారటంపై ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మేధావులు, ఉద్యమకారులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే, పర్యావరణం గురించి జాతిపిత మహాత్మాగాంధీ తనదైన సిద్ధాంతాన్ని ఏనాడో ఆవిష్కరించారు. పర్యావరణం అనే మాట బాపూజీ కాలంలో వాడుకలో లేనప్పటికీ ఆయన దార్శనికత ఎంతో ముందుచూపుతో ఉండేది. అందుకే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులను అప్పట్లోనే అంచనా వేయగలిగిన ఆయన ఎంతగానో ఆందోళన వెలిబుచ్చారు. 'ప్రతి ఒక్కరి అవసరాన్నీ తీర్చగలిగినంత ప్రకృతి వనరులు ఈ భూమ్మీద ఉన్నాయి... అంతేగానీ దురాశను తీర్చగలిగినంతగా కాదు' అని గాంధీజీ విశ్వసించారు. 'స్వాస్థ్యకీ కుంజీ' అనే వ్యాసంలో పరిశుభ్రమైన గాలి గురించి ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి జీవికీ గాలి, నీరు, ఆహారం మూడూ ప్రాణాధారమే అయినా, వాటిలో పరిశుభ్రమైన గాలి అత్యంత ప్రధానమైనదని నొక్కిచెప్పారు. నూలు వడికి చేనేత వస్త్రాలను ధరించాల్సిందిగా భారతీయులందరికీ ప్రబోధించారు. స్వదేశీ భావనను ప్రోత్సహించడం మాత్రమేగాక సాధారణ వ్యర్థాలతోపాటు జౌళి మిల్లుల నుంచి వెలువడే వ్యర్థాలను తగ్గించాలన్నది ఆయన ప్రబోధంలోని అంతరార్థం. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా ఆయన చూపించిన మార్గం ఇప్పటికి అనుసరణీయం. గ్రామాల సముద్ధరణ గురించి 1946లో 'హరిజన సేవక్' పత్రికలో రాసిన వ్యాసంలో–, 'గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి కళలు, హస్తకళా ప్రావీణ్య ఉండాలంటే.. వారి ఉత్పత్తులకు ఆయా గ్రామాల వెలుపల కూడా జనాదరణ ఉండాలి' అని వివరించారు. ఒకవైపు స్వాతంత్య్రం కోసం అహింసాయుత పోరాటం కొనసాగిస్తూనే... మరోవైపు అసంఘటితంగా ఉన్న భారతీయ సమాజ నిర్మాణాన్ని సంఘటితం చేయడం కోసం వినూత్న కార్యక్రమాలకు రూపుదిద్దేవారు. మెరుగైన సమాజ నిర్మాణంలో విద్య ప్రధాన పాత్ర పోషించగలదని గాంధీజీ విశ్వసించారు. అంతేకాకుండా 1917లో చంపారన్ సత్యాగ్రహం సందర్భంగా 'బర్హర్వా లఖన్‌సేన్'లో తొలి ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. విద్యకు గల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ 1937 మే 8వ తేదీన 'హరిజన్'లో ఒక వ్యాసం రాశారు. 'మానవుడంటే నిండు మేధస్సు గానీ, –స్థూలశరీరం గానీ కాదు. హృదయం లేదా ఆత్మ కాదు. ఓ సంపూర్ణ మానవ సృష్టి జరగాలంటే వీటన్నిటితో కూడిన సముచిత, సుస్థిర సమ్మేళనం అవసరం. విద్యలోని అసలైన ఉద్దేశం ఇదే' అని విశదీకరించారు.

# తెలంగాణ ఉద్యమంలో ముందున్న గాంధీ

### - అహింసా విధానంలో రాష్ట్రం సాధన
### - కేజ్రీవాల్ విజయం వెనకా గాంధీ మార్గమే

**హైదరాబాద్,అక్షర విజేత,**



నేటి ఆధునిక సమాజంలో గాంధీ ఉద్యమ పంథాను ఎంచుకున్న కారణంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం అయ్యింది. దేశంలో ఎక్కడైనా ఇప్పుడు గాంధీ సూచించిన గ్రామీణ ఉద్యమాన్ని తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని నేతలు కూడా ప్రకటిస్తున్నారు. ఈ మధ్య గాంధీకి తగిన గౌవరం దక్కడం లేదని కూడా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం సొంతం గాంధేయ మార్గంలోనే నడిచింది. అహింసామార్గంలో కేవలం నిరసనలు, అరెస్టులతో ఉద్యమాన్ని గాంధీ అహింసామార్గంలో పయనించేలా చేయడంలో ఉద్యమకారులు కృతకృత్యులయ్యారు. అయితే ఆనాడు గాందీకి ఎదురైన సంఘటనలు తెలంగాణ ఉద్యమంలోనూ కానవచ్చాయి. బలిదానాలు ఇందులో ప్రధానంగా చెప్పుకోవాలి. తెలంగాణ కోసం ఎలుగెత్తిన ఎందరో యువకిశోరాలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న కెసిఆర్ కావచ్చు, ప్రొఫెసర్ కోదండరామ్ కావచ్చు..యాత్ తెలంగాణ ప్రజలు గాంధీ అనుసరించిన అహింసామార్గంలోనే ముందుకు సాగారు. అందుకే ఎక్కడా హింసకు తావులేకుండా ఉద్యమం సాగి విజయం సాధించింది. ఇది ప్రపంచానికి మరోమారు గాంధీ గొప్పతనానికి నిదర్శనంగా నిలిచింది. గాంధీ పేరు ఎత్తుకున్న తర్వాత ప్రభుత్వాలు ఏమీ చేయలేక పోయాయి. పైగా ప్రజలు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా రోడ్లపైకి వచ్చి ఉద్యమించారు. ఇది మన కళ్ల ముందు జరిగిన చరిత్ర. ఈ ఉద్యమం విజయం సాధించింది. 1952 కానీ, 1969 ఉద్యమాల్లో గాంధీ సిద్దాంత ప్రస్తావన లేదు. అందు వల్ల నాటి ప్రభుత్వాలు ఆనాటి ఉద్యమాన్ని అణిచివేయగలిగాయి. ఈ సారి ఉద్యమంలో గాంధీ ముందు వరుసలో ఉన్నారు. గాంధీ సిద్దాంత ఆధార ఉద్యమమని ఆచరణ ద్వారా ఉద్యమ నాయకత్వం చూపించింది. అందువల్ల తెలంగాణకు పోరాటాలే తప్ప విజయాలు లేవు అనే వేదనను తొలగించిందీ గాంధీ మార్గమే. కేజీవ్రాల్ వంటి వారు రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. ఈయనకూ స్ఫూర్తి గాంధీనే. ఆయన చేసిన ఆందోళనలు, ధర్నాలన్నీ గాంధేయ మార్గంలోనే సాగాయి. ఎక్కడ హర్తాళ్ చేసినా గాంధీనే స్ఫూర్తిగా తీసుకున్నారు. మొత్తంగా కేజీవ్రాల్ వెంట ఢిల్లీ నడిచింది. కానీ వారిని నడిపించింది గాంధీనే. అందుకే కేజ్రీవాల్ అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అన్నా హజారేతో కలసి ఉద్యమించి విజయం సాధించారు. హింసను, ప్రతీకారేచ్ఛను ఆదర్శంగా చూపించే సినిమాలను ఆరాధించే జనం దృష్టిలో అహింస పెద్ద ఆదర్శం కాదు. కానీ అహింసా పద్ధతుల్లో పోరాటం నిజజీవితంలో మాత్రం హీరోజయిజంగానే నిలబడుతుందని తెలంగాణ ఉద్యమం నిరూపించింది. తెలంగాణ ఉద్యమంలో రక్తం చిందకుండా నాయతక్వం ముందుకు సాగాలన్న నిర్ణయానికి గాంధీ ఆచరణెళి ప్రేరణ.

## పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులను అభినందించిన

# యువ గళం నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంతాళ్లపూడి మండలం అన్నదేవరపేట అరుంధతి పేటలో సచివాలయం సిబ్బందితో కలిసి మంగళవారం పించన్లు. పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన.బొచ్చు శ్రీను కొండమంచిలి జాన్ బాబు ని అభినందించిన టీడీపీ యువ గళం సభ్యులువీరితో పాటుగా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా.బొచ్చు శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని రాబోయే రోజుల్లో కూటమి తరుపున ఎన్నికల్లో పోటీ చెయ్యటానికి సిద్ధంగా ఉన్నానని ప్రజలు ఎన్డీఏ కూటమి వైపు ఉన్నారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యువగళం నాయకులు పాల్గొన్నారు.

## నల్లజర్ల సర్కిల్ పరిధిలో

## అపరిచిత వ్యక్తులపై పోలీసులు ప్రజలకు పలు సూచనలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అనుమానం వచ్చిన వ్యక్తులు సంచరించి ఉంటే తక్షణమే తమ నెంబర్కు 9440796614 సమాచారం ఇవ్వాలని నల్లజర్ల సి ఐ నక్క శ్రీనివాస్ కోరారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నల్లజర్ల సిఐ నక్క శ్రీనివాస్ మండలంలో దొంగతనాలు, బైకులు చోరీ , రాగి వైర్లు దొంగలించడం వివిధ మొదలగును చోరీలు గతంలో జరిగిన దృష్ట్యా మండలంలోని ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా ఇల్లు విడిచి బయటకు వెళ్లిన తరుణంలో తమ పోలీస్ స్టేషన్కు వచ్చి సంప్రదించాలని ఆయన కోరారు.

పాత నేరస్తులపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి ఉంచామని వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉన్నామని తెలియజేశారు.మండలంలోని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు అని తెలియజేశారు దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఎక్కడ కూడా ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు నవరాత్రుల దృష్ట్యా ఎక్కడైనా రికార్డింగ్ డాన్సులు గాని , అశ్లీలం తో కూడిన నృత్యాలు వేసిన గాని కఠిన చర్యలు తీసుకోబడును అని సీఐ నక్క శ్రీనివాస్ హెచ్చరించారు మీ చుట్టుపక్కల ఎవరైనా అనుమానంగా కనిపించిన తక్షణమే



అశ్రద్ధ చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు . ఏ విషయం ఉన్నా సరే పోలీసులకు చేరవేయడంతో కొంత నేర ఘటనలు తక్కువ గా జరిగే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే దీపావళికి ఎవరైనా సరే బానిసంచా సామాగ్రి అక్రమంగా తయారుచేసిన లేదా విక్రయించిన నిల్వ లు ఉంచిన తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నక్కా శ్రీనివాస్ మరోసారి హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తమ కు సమాచారం అందించాలని కోరారు. వచ్చే దసరా వేడుకల్లో పోలీసులు నిఘా ఉంటుందని తెలిపారు. జాతీయ రహదారి పై జరిగే దోపిడీ లు, అక్రమ రవాణా తదితర వాటిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు.

## విజయవాడ.వరద భాధితులకు దుప్పట్లు పంపిణీ

## సంఘమిత్ర విద్యాలయం పార్డ్ ఇండియా సంయుక్తంగా

## సంఘమిత్ర విద్యాలయ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం దూబచర్ల సంఘమిత్ర విద్యాలయం పార్ట్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థలు సౌజన్యంతో విజయవాడ లోఇటీవల ప్రకృతి ప్రకోపానికి విజయవాడ పరిసరాలు ముంపుకు గురై పలు కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డ సంగతి,అలాగే పలు స్వచ్ఛంద సంస్థలు,ప్రముఖులు తమకు తోచిన రీతిలో భాధితులకు సహాయం అందిస్తున్న సంగతి విదితమే.ఈ నేపత్యంలో మానవత్వ కోణంలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ పార్డ్ ఇండియా మరియు దూబచర్ల సంఘమిత్ర విద్యాలయ సంయుక్త నిర్వహణలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలోని పాయకాపురం కండ్రిగ కు చెందిన సుమారు 1000 కుటుంబాలకు ప్రముఖ సినీ నటులు,పార్డ్ ఇండియా అంబాసిడర్ మొల్లేటి బాలాజీ చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ భారీ వరదలకు బలైన నిరుపేద కుటుంబాల స్థితి కడు బాధాకరమని,ఈ నేపత్యంలో వారిని ఆదుకోవాలనే సంకల్పంతో తమ వంతు సహాయంగా దుప్పట్లు అందించడం జరుగుతోందని తెలియజేశారు.ఇందుపై విశేషంగా స్పందించిన భాధితులు



దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,సంఘమిత్ర డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు,పార్డ్ ఇండియా జిల్లా అధ్యక్షులు అంబటి గురుమూర్తి,కోశాధికారి దేవరాజు అచ్యుతరావు,కార్యదర్శి నెక్కంటివెంకటేష్, వసాది త్రినాథ్, గొట్టుపల్లి వెంకటరావు, ఉపకోశాధికారి ఎస్. వెంకట్రావు,ఇతర కార్యవర్గ సభ్యులు నందా,చైతన్య శ్రీ, హేమంత్ కుమార్, అలమండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సామాజిక పెన్షన్లు పంపిణీ పూర్తి

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం లో పెన్షన్ పంపిణీ లను దిగ్విజయం గా పూర్తి చేసిన ఆయా శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఏ ఎన్ ఏం లు ఆశలు, అంగన్వాడీ టీచర్ లు ఉదయం 5 గం లకే వారి ఇళ్లకు వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇంటివద్దకు టెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీనికి తోడు సర్వర్ కూడా సకాలంలో పనిచేయడంతో మరింత వేగంగా పెన్షన్లను వేగం గా పెన్షన్ దారులకు అందించడం జరిగింది ఓవైపు కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు అనుసరంగా మరోపక్క మండల స్థాయి అధికారులు పరివేక్షణలో గ్రామ స్థాయిలో పనిచేసే ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ చేయడంలో సఫలం అయ్యారు.తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామంలో వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న సచివాలయం సిబ్బంది



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి.

## నల్లజర్ల మండలం టిడిపి అధ్యక్షుడు తాతి న సత్యనారాయణ

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం గంటవారిగూడెం గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న గార్డెన్ లో పూల మొక్కలు, వివిధ రకమైన పండ్ల కాయగూరలు మొక్కలు నాటి గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల టిడిపిపార్టీ అధ్యక్షులు తాతని సత్యనారాయణ , గ్రామ సర్పంచ్ రాజులపాటి సుభాషిని ఆదినారాయణ , గోపాలపురం నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి నాదెళ్ల శ్రీరామ్ చౌదరి , ఉపాధి హామీ పథకం వర్కర్లు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డయాలసిస్ పేషంట్ కు 10 వేల రూపాయల

## ఫించన్ అందచేత

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో గత కొంతకాలంగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న బిరుదుగడ్డ రవీంద్ర సమస్యను స్థానిక తెదేపా నాయకులు ప్రభుత్వ అధికారులదృష్టికి తీసుకువెళ్లి డయాలసిస్ వ్యాధికి సంబంధించిన పదివేల రూపాయల నెలవారీ ఫించన్ అందించేందుకు కృషిచేసి చేసారుతెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లిన విజయభాస్కర్ పెన్మెత్స సుబ్బరాజు ఆధ్వర్యంలో ఫించన్ అందించడం జరిగింది సచివాలయ సిబ్బంది మీనాక్షి గద్దె శ్రీనివాసరావు బళ్ల సూర్య చక్రం పాలపాటి వెంకటగిరి ఎలిపెం మహేంద్ర బొంత సోమరాజు పాముల రాజేష్ కూటమి సభ్యులు పాల్గొన్నారు.



## మాట ఇచ్చిన ప్రకారంగా 1వ తారీఖునే పూర్తి స్థాయిలో పెషన్లు పంపిణీ.

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంతాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు పెన్షన్ రూ. 4,000/-, దివ్యాగులకు రూ. 6,000/- మరియు ఇతర పెన్షన్లను ఇంటింటికి వెళ్ళి పెన్షన్ దారులకు పెన్షన్ అందచేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి ఇస్తున్న ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లా చూస్తూ పరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చుక్క దొరక్క మందు బాబుల ఇక్కట్లు

### నేడు మూతపడిన ప్రభుత్వ మద్యం దుకాణాలు

### ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ మద్యం షాపు ఉద్యోగులు డిమాండ్

**అక్షర విజేత, దేవరపల్లి**

తూగో జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణం మిట్ట మధ్యాహ్నం దాటినా తెరవక పోవడంతో షాపు వద్దకు వచ్చి నిరాశతతో వెను తిరుగుతున్న మద్యపాన ప్రియులునేటి నుండీ మద్యం ధరలు తగ్గుతాయేమోనని కొందరు నాణ్యమైన మద్యం ఎట్టకేలకు వస్తుందని మరికొందరూ ఏదైతే నాకేమిటి దొరికితేచాలని ఆల్కహాలిక్కులు మరెందరో గంపెడు కేసుల ఆశతో 11గంటలనుండీ దుకాణం వద్దకు వెళ్లి అక్కడ తాళాలు వేసి వుండటంతో నిస్పృహతో తిరుగు ముఖం పడుతున్నారుచుక్కతో అందించే కిక్కుతో తాగి ఊగి పలు మాటలువాగి వాదోపవాదాలు చేసి తాచెప్పినదే వేదమని వితండ వాదంతో పిడివాదంతో సమయం గడిపి తదుపరి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోయి సమాజంలో విలువలు కోల్పోయి నాలుగు ముద్దలు తినే కొన్ని జీవులు అల్లల్లాతుండగాకష్టించి శ్రమించి కొద్దిపాటిగా అపుడపుడూ సేవించేవారికి కూడా ఇబ్బంది కలుగుతుందిగతంలో పనిచేస్తున్న ఉద్యోగులు నూతన పాలసీ ద్వారా తమ ఉద్యోగాలు కోల్పోతామని తద్వారా తమ కుటుంబాలు వీధిన పడతాయని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తమ సంఘాల పిలుపు మేరకు దుకాణాలు తెరవడం లేదని కొన్ని ప్రాంతాలలో షాపులు తెరిచారని సమాచారంసంబంధిత అధికారులు పరిస్థితి సమీక్షిస్తూ సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తుంది



# ముగిసిన మండల స్థాయి చెకుముకి పరీక్షలు.

**అక్షర విజేత,ప్యాపిలి:**
జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్యాపిలి మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక శిశు మందిరం పాఠశాల సహా మొత్తం 13 పాఠశాలల్లో 914 మంది విద్యార్థినీ విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలకు హాజరై పరీక్షలు రాయగా మండల స్థాయికి 16 టీంలు 48 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు.డోన్ డివిజన్ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన జరిగిన పరీక్షలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మూఢనమ్మకాల ను నమ్మకండి మన నిత్య జీవితంలో జరిగే ప్రతీది సైన్స్ వల్లే జరుగుతుంది. జ్వరం వస్తె తాయెత్తులు కట్టించుకోవడాలు,కాల్చుకోవడాలు మానండి.ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం పరీక్ష పత్రాలు అయన చేతుల మీదుగా పరీక్షలు ప్రారంభించారు.పరీక్షల అనంతరం జన విజ్ఞాన వేదిక డోన్ డివిజన్ నాయకులు సర్వజ్ఞమూర్తి,అబ్దుల్ లతీఫ్ మరియు యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం కల్గించడంతో పాటు పోటీ తత్వాన్ని విద్యతో దశ నుండే అలవర్చుకునేలా చేయడానికి ఈ పరీక్షలు ఉపయోగ పడతాయని.గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఓడితే మరలా ఎలా గెలవాలని ఆలోచించాలని గెలిస్తే తర్వాత దశ గురించి ఆలోచించాలి అని వారు అన్నారు. ఆ తర్వాత గెలిచిన వారికి జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు ఇచ్చారు.మొదటి స్థానం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణ,హర్షవర్ధన్,మహమ్మద్ సాధించగా, ద్వితీయ స్థానం హుస్సైనపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు భార్గవి,ధరణీదర్ ఆచారి,పవన్



కుమార్ సాధించగా, తృతీయ స్థానం జలదుర్గం ఉన్నత పాఠశాల విద్యార్థులు మంజులత ,వర్షిణి,నందకిషోర్ లు మరియు చిన్నపూదిళ్ళ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనోజ్ ,చరణ్ లు సాధించారు. గెలుపొందిన వారితో పాటుగా హాజరైన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ తో పాటు చిన్న బహుమతిని జన విజ్ఞానవేదిక డోన్ డివిజన్ కమిటీ ఇవ్వడం జరిగింది.హాజరైన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసి ఎవరి పాఠశాలలకు వారిని క్షేమంగా పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక డోన్ డివిజన్ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి,జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, యూటీఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ, యూటీఎఫ్ ప్యాపలి మండల అధ్యక్షులు కృష్ణ నాయక్,సహాధ్యక్షులు రమేష్ నాయుడు , యూటీఎఫ్ సీనియర్ నాయకులు నెల్యూరప్ప, శాంతి కుమార్,ఖలీల్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృద్ధులు మన అమూల్య సంపద

## బుద్ధి కుశలత పిల్లలపట్ల ప్రేమ ఆప్యాయతానురాగాలు

## బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ సురేంద్ర

**అక్షర విజేత, దేవరపల్లి**
అపారఅనుభవం వివిధ తరాల మధ్య మానసిక వారధి నిర్మించే సామర్థ్యం కలిగిన వృద్ధులు మనకు ఉన్న అమూల్య సంపద అని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ సురేంద్ర అన్నారు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం కృష్ణంపాలెం గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వృద్ధాశ్రమంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని. యర్నగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ నాయుడు వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు ఫలాలను అందించి వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు కార్పొరేటు రంగం సామాజిక సేవలో భాగంగా బ్యాంక్ఆఫ్ బరోడా సంస్థ తరపున పదివేల రూపాయల విలువ చేసే ఆరు సీలింగ్ ఫ్యాన్లను ఆశ్రమానికి అందించారు

పిల్లలను ప్రేమించడంలో తల్లి తండ్రులు అందరూ ధనవంతులేనని ప్రేమ పంచే విషయంలో పేద తల్లితండ్రులు ఉండరని వారు అందించిన ప్రేమా ఆప్యాయతలు తిరిగి అందించి ఆప్యాయంగా పలకరించడం తిన్నావా అంటూ వారికి తగిన సమయం కేటాయించడం వారి ఆరోగ్యకర జీవనానికి మొదటి ప్రాధాన్యత కల్పించడం ద్వారానే వారి రుణం కొద్దిపాటిగా తీర్చుకోగలమని సురేంద్ర అన్నారు



ఈ సందర్భంగా ఆశ్రమ వృద్ధులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం యోగాగురు రేణుకాదేవి శిక్షణ అందించారు కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్ గూడెంపట్టణానికి చెందిన సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ గుంపుల సత్య కృష్ణ, ఆశ్రమ నిర్వాహకురాలు గుదే శ్యామలాదేవి, పుట్టా పోసిబాబు, ధూళిపూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ దూబచర్ల, పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ

# ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం దూబచర్ల ఎలైట్ డిగ్రీ కళాశాలలో మంగళవారంజాతీయ స్వచ్ఛంద రక్తదానం దినోత్సవ సందర్భంగా ఏలూరు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో దూబచర్ల ఎలైట్ డిగ్రీ కళాశాలలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని క్యాంపు ఆర్గనైజర్ అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, ఎలైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి .శ్రీలక్ష్మి, తాతిన సత్యనారాయణ, మహమ్మద్ ఇలియా షరీఫ్, చీమకుర్తి కృష్ణ ప్రసాద్, దూబచర్ల గ్రామ సెక్రెటరీ బి. రత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పక్కా గృహాల బకాయి చెల్లింపు పై హర్షం

## పార్టీ జిల్లా కార్యదర్శి కె వి కె రంగారావు హర్షం

**అక్షర విజేత, దేవరపల్లి**
గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2017 నుండి 2019 వరకు నిర్మించిన ఎన్టీఆర్ పక్కా ఇళ్లకు సంబంధించిన బకాయిలు చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పార్టీ జిల్లా కార్యదర్శి కె. వి. కె. రంగారావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ బకాయిలు జగన్ ప్రభుత్వం రాజకీయ కక్ష్య తో కోట్లు రూపాయలు ఇవ్వకుండా ఆపివేసి అనేక లక్షల మంది పేద ప్రజలకు ఎంతో ఘోరం మరియు అన్యాయం చేసారు అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో గృహ లబ్ధిదారునికి సంబంధించిన ఇల్లు అధికారులు సర్వే చేసి ఫోటో జియో టాగ్ చేయడం జరిగేది. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇది వరకు గత ప్రభుత్వం లో 2014 నుండి 2017 వరకు నిర్మించిన ఇళ్లకు జియో టాగ్ జరిగి ఇంకా బకాయిలు చెల్లించని వారికి వెంటనే చెల్లించి న్యాయం చేయాలని కోరారు. అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2019 ఎలక్షన్స్ కోడ్ రావడానికి ముందు నిర్మించిన ఇళ్లను కూడా అధికారులు గుర్తించారు. గుర్తించిన వారికి కూడా బకాయిలు చెల్లించి ప్రభుత్వం న్యాయం చేయాలని. పార్టీ జిల్లా కార్యదర్శి. కె వి కె రంగారావు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## మంత్రి బి.సి.జనార్థన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన- చైర్మన్

**అక్షర విజేత కర్నూల్ ప్రతినిధి,**
ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి బనగానపల్లె లో రాష్ట్ర మంత్రివర్యులు బి.సి.జనార్దన్ రెడ్డి దంపతులను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు వారి కుటుంబ సభ్యులతో పాటు టిడిపి నాయకులు మంత్రి జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఎర్నగూడెంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించిన హాస్టల్ విద్యార్థినులు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛత హి కార్యక్రమాన్ని నిర్వహించారువిద్యార్థినులు పరిశుభ్రత గూర్చి అవగాహనా నినాదాలతో ర్యాలీ కార్యక్రమం చేపట్టారుకార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారిని ధనలక్ష్మి సిబ్బంది పద్మ విద్యార్థినులు పాల్గొన్నారు.




## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమంలో భాగంగా యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు "స్వర్ణాంధ్రను సాధించుకొనుటకు రానున్న ఐదు సంవత్సరాల్లో విద్యారంగంలో తీసుకు రావలసిన సంస్కరణలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారుపోటీల్లో మొదటి బహుమతి అక్కాబత్తుల కారుణ్య ద్వితీయ బహుమతులు డి పూర్ణలక్ష్మీదుర్గ షేక్ అమీనా తృతీయ బహుమతులు కే హర్షిత పి కావ్య గెలుచుకున్నారుకళాశాల అభివృద్ధికమిటీ ఛైర్మన్ గద్దె శ్రీనివాసరావు, సభ్యులు దుగ్గిరాల వీరసత్యం, ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## మాతృమూర్తి వర్ధంతి పురస్కరించుకునిపలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు.

### సామాజికవేత్త పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బివి స్వామి

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం కృష్ణం పాలెం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వయో వృద్ధాశ్రమం, గొల్లగూడెం వద్ద గల లగడపాటి రామలక్ష్మమ్మ రామానాయుడు వృద్ధాశ్రమంలో పా ర్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బేతాళ వీరాస్వామిద మాతృమూర్తి బేతాల వెంకమ్మ 7వ వర్ధంతి . ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని. దేవరపల్లి కృష్ణంపాలెం గొల్లగూడెం వృద్ధాశ్రమాలు వికలాంగుల ఆశ్రమం మరియు యర్నగూడెం గ్రామంలోని పలువురు వికలాంగులు వృద్ధులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు.



## విఆర్ఓ ,ఆర్ ఐ లు బెదిరించి రేషన్ డీలర్ షిప్ నుంచి తప్పుకోమని అంటున్నారు.....

**అక్షర విజేత కోటనందూరు.**
:కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం పాత కోదాడ రేషన్ షాప్ నెంబర్ 7 బత్తిన వీర గణిక గత నాలుగు సంవత్సరాల నుండి రేషన్ షాపు నడుపుతున్నాను. అప్పటినుంచి ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్నాను. గత నాలుగు ఐదు రోజుల నుండి వీఆర్వో, ఆర్ ఐ, నాపై ఒత్తిడి తెస్తున్నారు. తూనికలు కాటా , బయోమెట్రిక్ తంబ్ మిషను ఇచ్చేమని అంటున్నారు కానీ నాకు ఎటువంటి సిఫార్సు లేకుండా వేరే వాళ్ళు చేసుకుంటారని నువ్వు మానే అని వీఆర్వోలు, ఆర్ఐలు, ఒత్తిడి తెచ్చి బెదిరిస్తున్నారు. నేను ఒక పేద కుటుంబానికి చెందిన ద పేద మహిళను ముగ్గురు ఆడపిల్లలతో దీనిపై వచ్చిన కమిషన్ తో మేము జీవనం సాగిస్తున్నాం. అర్ధాంతరంగా మానేయమని అనడంతో అధికారులకు నాయకులకు మీడియా ద్వారా తెలుపుకుంటున్నాను. ప్రతి నెల 25 28 లోగా సరుకులు వచ్చేవి కానీ ఈ నెల ఇప్పటివరకు చేరలేదు గ్రామస్తులందరూ సరుకులు ఇంకా ఇవ్వటం లేదు అని నన్ను నిలదీసి అడుగుతున్నారు. మీడియా పూర్వకంగా నాకు



న్యాయం జరిగేలా చేయమని అధికారులను నాయకులను కోరుకుంటున్నాను.

# గాంధేయవాద స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలి...

## జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి...

### భీమవరంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద గాంధీ తత్వం పై చిత్రలేఖన అవగాహన సదస్సు

**అక్షరవిజేత,భీమవరం:**
గాంధేయవాద స్ఫూర్తితో యువత స్ఫూర్తి పొంది సన్మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం క్విట్ ఇండియా స్తూపం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక మండలి ఫౌండేషన్ చైర్మన్ పూర్ణచంద్రగాంధీ మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలు చిత్త శుద్ధిగా అమలు జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ ఎం.ఆర్ రాజు, తుమ్మల పల్లి మంగరాజు ట్రస్ట్ చైర్మన్ తుమ్మల పల్లి శివ, మానవత సేవా సంస్థ సభ్యుల – వర్మ లు కు సన్మానం చేశారు.గాంధీ తత్వం పై జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలా లో విజేతలు వెస్లెబ్రీ స్కూలు విద్యార్థి టేఫిని, మేడపాడుకు చెందిన ఎ.శ్రీవర్షిణి,బి. విరాజు కళాశాల విద్యార్థిని శ్యామల గౌరి. మెమెంటోలు ఇచ్చి సత్కరించారు.



## కష్టకాలంలో దాతలు ముందుకు రావడం అభినందనీయమం...

## ఎమ్మెల్యే అంజిబాబుకు వరద బాధితుల సహాయార్థం రూ లక్ష 50 వేలు అందించిన

## భీమవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్...

**అక్షరవిజేత,భీమవరం:**
ఆపదలో ఉన్నవారిని కష్టకా లంలో ఉన్నవారిని ఆదుకో వడం మానవత్వమని, వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినంద నీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం భీమవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ రూ 1,50,116 లను విరాళాన్ని ఎమ్మెల్యే అంజిబాబుకు చెక్కును అందించారు. దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అల్లూరి అజయ్ వర్మ, పెన్మెత్స మురళీ, పొత్తూరి వెంకటరాజు, ఉమర్ పివిటీ బ్రదర్స్, కేశవ, పెచ్చేటి ప్రసాద్, అల్లూరి ప్రణయ్, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, పొత్తూరి బాపిరాజు, బండి రమేష్ కుమార్, గంటా



త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుందాం .. ఎమ్మెల్యే అంజిబాబు

# వరద బాధితులకు రూ లక్ష అందించిన సుచిత్ర వైన్స్

**అక్షరవిజేత,భీమవరం :**
విజయవాడ వరద బాధితు లను మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని, ఇప్ప టికే ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తు న్నారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం సుచిత్ర వైన్స్ రూ లక్ష లను ఎమ్మెల్యే అంజిబా బుకు అందించారు. దాతలను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, సుచిత్ర వైన్స్ సభ్యులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి...

## జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి పరిష్కారిస్తా... ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :**
భవన నిర్మాణ కార్మికులైన మాకు 6 నెలలుగా ఇసుక దొరకక పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, రాత్రి పూట కాకుండా పగలు ఇసుక వెబ్ సైట్ ఓపెన్ అయ్యేలా చేసి మా సమస్యలను పరిష్కరించాలని భీమవరం తాలూకా తాపీ పని వారల యూనియన్ అధ్యక్షులు మెర్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కటకంశెట్టి ఏడుకొండలు కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) లను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ ఇసుకను 5 యూనిట్లు బ్లాక్ లో రూ 30 వేలకు అమ్ముతున్నారని, దాని వల్ల యజమానులు ఎవరూ ముందుకు రావటం లేదని, ఇసుక బుకింగ్ ఆన్లైన్ చేసుకుందా మనుకుంటే రాత్రి 12 గంటలకు సైటు ఓపెన్ అవుతుందని, గంటలోపు బుకింగ్ ముగుస్తుందని, దాని వలన యాజమానులు, కార్మికులు ఇబ్బంది పడుతున్నామని, వెబ్ సైట్ పగలు ఓపెన్ అయ్యేలా చూడాలని కోరుతున్నామని అన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఇసుక అందుబా టులోకి వచ్చే విధంగా చేయవలసినదిగా వారు ఎమ్మెల్యే అంజిబాబును కోరారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు స్పందించి



వెంటనే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ నాగరాణి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరి స్తామని, కార్మికులకు న్యాయం చేయడమే కూటమి లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో భీమవరం తాలూకా తాపీ పని వారల యూనియన్ సభ్యులు, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్ర శేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, యర్రంశెట్టి శివకృష్ణ పాల్గొన్నారు.

# చెత్త పన్ను రద్దు చేసిన ఎన్డీఏ....తోట సీతారామలక్ష్మి...

**అక్షరవిజేత,భీమవరం:**
వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్త పన్ను లేకుండా రద్దు చేశారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ తెలిపారు. భీమవరం పట్టణం 29వ వార్డ్ బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ దేశవ్యాప్త కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని తమ ఇళ్లల్లోని తడిచెత్త పొడిచెత్త వ్యర్థాలను వేరుచేసి పరిసరాలను శుభ్రపరచాలని పరిశుభ్రత పాటిస్తూ దేశ సమగ్రత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమానికి ముందుగా పెన్షన్ దారులకు ప్రభుత్వ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులతో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు.ఈకార్య క్రమంలో భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు జనసేన ఇన్చార్జి కటికల పల్లారావు ఎన్డీఏ కూటమి నాయకులు పులూరి పూర్ణచంద్రజోషి బొల్లా రాంబాబు బొక్క శ్రీనివాస్ నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తూర్పు గోదావరి జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షునిగా తిరుమలాయపాలెం డీలర్ రాజు

**అక్షర విజేత, గోకవరం.**
తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమండ్రి లో ఆర్ కె రీసెడెన్సీ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో రేషన్ డీలర్స్ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ గా గోకవరం మండలం తిరుమాలయాపాలెం గ్రామానికి చెందిన డీలర్ బుంగా రాజుని డీలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది.జిల్లాలో అన్ని మండలాల డీలర్స్ ప్రెసిడెంట్, సెక్రటరీలు మరియు డీలర్స్ అందరూ ఏకగ్రీవంగా రాజులు అధ్యక్షుడిగా నియమించారు. ఇదివరకు రాజుఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డీలర్స్ వైస్ ప్రెసిడెంట్ గా జిల్లా విభజన తరువాత జిల్లా డీలర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. జిల్లాలో రేషన్ డీలర్స్ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారము చేస్తూ డీలర్స్ మన్ననలు పొందారు. జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల గోకవరం రేషన్ డీలర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ద



## హైస్కూల్ రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు బదిలీ

**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలరుర్నగూడెం జడ్పీ హైస్కూల్లో రికార్డ్ అసిస్టెంట్ గారెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన గంగుల శ్రీనివాసరావు బదిలీపై గోపాలపురం మండలం వాదలకుంట హైస్కూల్ కు బదిలీ అయ్యారుబదిలీ సందర్భంగా స్కూల్ సిబ్బంది బదిలీ వీడ్కోలు సభ ఏర్పాటుచేసి చిరు సత్కారం చేసారువిధినిర్వహణలో అలసత్వం లేకుండా మంచి సేవలను శ్రీను అందించారని ప్రధానోపాధ్యాయులు వూబా చంద్రరావు అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్ సుధారాణి రాజేశ్వరి స్వర్ణలత పద్మజ జూనియర్ అసిస్టెంట్ డి పతంజలి తదితరులు పాల్గొన్నారుద.



## మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో మెరిసిన విద్యార్థులు......

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ జరిగినది. మండలంలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సీనియర్స్ ప్రథమ స్థానం కోటనందూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్ పూర్ణిమ 10వ తరగతి, కే హర్ష కార్తీక్ 9వ తరగతి, ఏ ఉదయభాను 8వ తరగతి విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో మదర్ విద్యాసంస్థల నుండి మామిడి రేవతి, మామిడి నాగ వెంకట సాయి, మాతుర్తి షణ్ముఖ్ ప్రథమ స్థానం సంపాదించారు. జూనియర్స్ విభాగంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు మరియు శ్రీ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రథమ స్థానాలు పొందారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వేణుగోపాల్, ఎస్ఎంసి చైర్మన్ చందక శ్రీను, చెకుముఖి మండల కోఆర్డినేటర్ కేఎన్ వి ఎస్ నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు కే వీరభద్రరావు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుడు అనుమానాస్పద మృతి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తున్న కొల్లారి అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం. మంగళవారం వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ కార్మికుడు ఆదివారం మిస్సింగ్ అయినట్లు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని గౌడ లేఔట్ లోని ఒక గదిలో మృతదేహం లభించింది. కొల్లారి సినిమా షూటింగులు కూడా చేసేవాడన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు. ఎం జె పి గురుకుల విద్యార్థులు ఎంపిక

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

డి హీరేహాళ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రామాంజనమ్మ సహకారంతో పాఠశాల సీనియర్ సహాయకులు సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు. తెలుగు పాఠశాల సహాయకులు ఉరుకుందప్ప, యుటిఎఫ్ మండల నాయకులు అధ్యక్షులు ఆర్ ,మోహన్ బాబు ప్రధాన కార్యదర్శి, జి .రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం. మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థుల టీం ప్రథమ స్థానంలో నిలిచి అక్టోబర్ 27వ తారీకు జరిగే జిల్లా సైన్స్ చెకుముకి పరీక్షకు ఎంపికైనట్లు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల యాజమాన్యాని , ఎంపికైన విద్యార్థులకు ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.హిరేహల్ ఉన్నత పాఠశాల సీనియర్ సహాయకులు నాగరాజు , మడినహళ్లి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు వెంకోబ్ రావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ద్వారా జరిగే సైన్స్ పరీక్షల ద్వారా, విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి తో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుంటారని ,పోటీ పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకమైన నైపుణ్యాలు పెంపొందించడానికి, జనరల్ నాలెడ్జ్, మరియు కరెంట్ అఫైర్స్ విభాగాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి,ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు .పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన పాఠశాల టీం ఒకరికొకరు ఆలోచనలు పంచుకొని చర్చించుకుని సమాధానాలు కనిపెట్టే విధంగా ప్రశ్నాపత్రం ఉండడం వలన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ,ఆనందాన్ని కలిగించదానికి



పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు అని తెలిపారు విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని సీనియర్ ఉపాధ్యాయులు వెంకొబ్ రావు తెలిపారు . పోటీ లో పరీక్షలకు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్స్, తరుపున డి .హీరేహల్ విద్యార్థుల టీం జడ్.పి.హెచ్.ఎస్ హెచ్, సిద్దాపురం విద్యార్థులు టీం. జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల టీం, జడ్.పి.హెచ్.ఎస్ సోమలాపురం పాఠశాల టీం, జడ్.పి.హెచ్.ఎస్ మడినహళ్లి పాఠశాల కేజీబీవీ విద్యార్థుల టీం, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని, సురేఖ, ముత్త మల్, వేనమ్మ, తెలుగు పాఠశాల సహాయకులు జయరాం, పి టి ఐ. సిద్దేశ్, దుర్గప్ప ,అశోక్ ,యోగేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు చెకుముకి పరీక్షలు జన విజ్ఞాన వేదిక అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ రాయదుర్గం తాలూకా నాయకులు జగదీష్. పాల్గొన్నారు

# గాంధీ తత్వాన్ని భావి తరాలకు అందించే గురుతర బాధ్యత విద్యార్థుల దే....

**అక్షరవిజేత,భీమవరం :**

గాంధీ తత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించే విధంగా నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి చైర్మన్ సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ గాంధీ పిసీ ఖాజా పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ 156వ జయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాంధీ పిసి ఖాజా మాట్లాడుతూ గాంధీజీ తన జీవితమంతా మానవసేవే మాధవసేవ అంటూ సామాన్యులను ప్రేమించి తన చివరి దశ వరకు తన జీవితాన్ని స్వచ్ఛత సేవ కే అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడు తూ నాటి స్వాతం త్ర్య ఉద్య మ పోరాటంలో పాల్గొన్న మేధావులు అందరూ ఉన్నత చదువులు చదివి దేశం కోసం



త్యాగం చేశారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవ కు ఉపయోగపడే కార్యక్ర మాలు నిర్వహించాలని ఆయ న విద్యార్థులను కోరారు. రిటైర్డ్ డిఇఓ ఇందుకూరు ప్రసాద్ రాజు మాట్లాడుతూ పెద్దనింద్రకొలనులో ఉన్న గాంధీ క్షేత్రాన్ని ప్రతి విద్యార్థి సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహారాజు, డిఎన్ఆర్ పీజీ కోర్సెస్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఝాన్సీ లక్ష్మి,గాంధీ స్మారక నిధి కార్యదర్శి వై రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# టిజే నగరం,బోద్దవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.........

## మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో టీజేనగరం, బొద్దవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినది. పట్టు పరిశ్రమల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించిన అనంతరం పొలంలోకి వెళ్లి వరి పంటలు పరిశీలించి చీడపీడలను గుర్తించి రైతులకు నివారణ చర్యలు తెలియజేశారు. వ్యవసాయ పనిముట్లు 50% రాయితీపై కావాలని, అలాగే జింకు ,జిప్సం, బోరన్ సూక్ష్మ దాతుల లోపాల నివారణకు రైతులకు రాయితీపై ఇవ్వాలని, రైతులు కోరడమైనది. టిజే నగరంలో కామినేడు కాల్వ నీరు రాకుండా అడ్డంకులు ఉన్నాయని వాటిని తొలగించి నీరు వచ్చేలా చూడాలని, వ్యవసాయానికి కరెంటు ఇవ్వాలని ప్రభుత్వని కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కొండబాబు, రైతులు, పట్టు పరిశ్రమల శాఖ అసిస్టెంట్



ముసలయ్య, ఏ ఈ ఓ శివకుమారి, వి ఏ ఏ తేజ, విహెచ్ఎ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కోటనందూరు జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు......

**అక్షర విజేత కోటనందూరు.**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలలో కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆర్ లక్ష్మి అండర్ 17, చప్పా రవితేజ అండర్ 14, కబడ్డీ క్రీడలకు రాష్ట్రస్థాయిలో ఆడుటకు ఎంపికయ్యారు. వీరు మొదట మండల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరచగా నియోజకవర్గ స్థాయిలో కూడా జరిగిన పోటీల్లో ప్రతిభ కనపరిచారు. వీరికి ఫిజికల్ డైరెక్టర్ ఎన్ జాన్ విక్టర్ ప్రత్యేక శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు తీసుకెళ్లగా రాష్ట్ర స్థాయిలో ఆడుటకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ఎన్ జాన్ విక్టర్ ను ఎస్ఎంసి చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్, స్కూల్ అసిస్టెంట్ కే నాగభూషణం ఫిజికల్ డైరెక్టర్ ఎన్ జాన్ విక్టర్ మాట్లాడుతూ కోటనందూరు హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి కోటనందూరు హై స్కూల్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.





# నారాయణ ఇ టెక్నో స్కూల్ లో ముందస్తు దసరా సంబరాలు.




**అక్షర విజేత చీమకుర్తి**

స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ రోడ్ లో ఉన్న నారాయణ ఇ టెక్నో స్కూల్లో మంగళవారం కనుల పండుగగా దసరా సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు నవదుర్గల వేషధారణలతో చక్కని నృత్య ప్రదర్శనలతో , బొమ్మల కొలువులతో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఏజీఎం మన్నం శ్రీను, ప్రిన్సిపల్ వై.రామకృష్ణ కోఆర్డినేటర్స్ మోహిని, పూర్ణిమ, శ్రీహరి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఎప్పటికైనా మంచి చెడుపై గెలుస్తుందని ,స్త్రీ శక్తిని గురించి చక్కని ఉపన్యాసాన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# ఫ్రాస్కోగన మెమోరియల్ కుష్టు వ్యాధి పునరావాస కేంద్రం లో సామాజిక ఫించన్లు...

## పంపిణీ చేపట్టిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షర విజేత,శృంగవృక్షం:**

పేద వర్గాలు, అనారోగ్య పీడి తులను ఆదుకోడానికి ప్రభు త్వం పెద్ద ఎత్తున ఫించను మొత్తాన్ని పెంచి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అన్నారు. మంగళవారం ఆమె పాలకో దేరు మండలం శృంగవృక్షం ఫ్రాస్కోగన మెమోరియల్ కుష్టు వ్యాధి పునరావాస కేంద్రం లో సామాజిక ఫించన్లు, ప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీ చేశారు. ఫించన్లు పంపిణీ చేస్తూనే వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. అదే ప్రాంగణంలో నివశిస్తున్న కుష్మవ్యాధిగ్రస్తుల కుటుంబాలను పరామర్శించి వారి వివరాలు తెలుసుకు న్నారు. ఫ్రాస్కోగన మెమోరి యల్ కుష్టు వ్యాధి పునరావాస కేంద్రం సేవలు అనిర్వచ నీయ మైనవని అన్నారు. కుష్టు రోగులను అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించడం తో పాటు వారి అలవ్యా సాలవా చూస్తున్న ఈ కేంద్ర నిర్వాహ కులు ధన్యులని ఆమె కొని యాడారు. ఇటువంటి వ్యాధి పీడితుల పట్ల సమాజం ప్రేమ తో మెలగాలని ఆమె పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రా స్కోగన మెమోరియల్ లెప్ర సీ రిహాబిలేషన్ సెంటర్ ఫాదర్ గా బ్రియేలు తోట, నిర్వాహకురా లు సిస్టర్ బ్రెజిత్తి. ఆర్.డి.ఎ.పీ.డ.ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపా ల్, డి.ఎస్.ఒ ఎస్.సరోజ,డిఎం హెచ్.వో డాక్టర్ మహేశ్వ రరావు, గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు, డిప్యూటీ డి. ఎం హెచోవో డాక్టర్ ను నాయక్, పాలకో దేరు తహశీల్దారు ఎన్.బి విజయలక్ష్మి, డిఆర్డిఎ ఎపివో పెన్షన్స్ టి. మురళీ కృష్ణ, సివిల్ సప్లైస్ డి.టి రవి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.ం



# రెండు బైక్లు ఢీ.ఒకరు మృతి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని టీ.వీరాపురం సమీపంలో రాయదుర్గం-కణేకల్లు ప్రధాన రోడ్డుపై రెండు బైక్లలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం సాయంత్రం సుమారు 4.50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు విడపనకల్లు మండలం పాల్తూరుకు చెందిన బొమ్మన్నగా స్థానికులు గుర్తించారు.ం



# యనమలను మర్యాదపుర్వకంగా కలిచిన పెద్ద పురం డిఎస్పీ శ్రీ హరి రాజు...

**అక్షర విజేత కోటనందూరు.**

పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనమండలిలో సభాపక్షనేత యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా మంగ్లవారం కలిశారు.ఇటీవలే శ్రీహరిరాజు పెద్దాపురం డీఎస్పీ గా శ్రీహరిరాజు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో యనమలను కొత్త డీఎస్పీ మర్యాదపూర్వకంగా కలిశారు.శాంతి భద్రతలతో పాటు పలు అంశాలను యనమల సమీక్షించారు.డీఎస్పీ వెంట రూరల్ సీఐ చెన్నకేశవ రావు, రూరల్ ఎస్ఐ కృష్ణమాచార్యులు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ మోడల్ కాలనీలో ఆ 18 స్థలాలపై దర్యాప్తు చేయండి.

# తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన సమాచార హక్కు సంఘం జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ.

**అక్షర విజేత, గోకవరం.**
తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని మండల కేంద్రంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ కాలనీ సర్వేనెంబర్ 30, 31 లో 2008లో 18 మంది జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు కేటాయించారని గృహ నిర్మాణానికి అను కూలంగా లేకపోవడంతో ఆ జర్నలిస్టులు వేరే చోటకి వెళ్లడం జరిగింది. ఆక్రమణ గురవుతుందని తక్షణం దీనిపై దర్యాప్తు జరపాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు సంఘం కన్వీనర్ బత్తిన రామకృష్ణ గోకవరం తాసిల్దార్ కోరారు. సోమవారం ప్రజల అర్జీల పరిష్కార వేదికలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటన మాట్లాడుతూ ఈ భూమిని 2008 లో సుమారు 18 మంది జర్నలిస్టులకు రెండు సెంట్లు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం ఆ భూమి నుండి 15 మంది జర్నలిస్టులు నివాస యోగ్యం గా లేదంటూ వేరేచోట భూమి తీసుకోవడం ఈ భూమిని స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించడం జరిగిందని,గత కొంతకాలంగా ఈ భూమి కొంతమంది వ్యక్తుల ఆక్రమించి అమ్మకాలు చేశారు అని దీనిపై సమగ్ర విచారణ జరిపించి రెవెన్యూ



వారి స్వాధీన పరుచుకుని ప్రజా అవసరాలు ఉపయోగించాలని కోరానని అన్నారు. ఇలాంటి అక్రమాలు మాత్రం చూసి చూడనట్లు వదిలేయడం సరైన విధానం కాదని తూర్పుగోదావరి జిల్లా సమాచారం హక్కు సంఘం కన్వీనర్ గా ఈరోజు గోకవరం తాసిల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన ఎపిఐఐసి చైర్మన్ రామరాజు....



**అక్షరవిజేత,భీమవరం :**
ఎపిఐఐసి చైర్మన్ గా ఎన్నికైన టీడీపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజి బాబు) ను మర్యాద పూర్వ కంగా కలిశారు. రామరాజు పార్టీకి ఎంతో కృషి చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తారని మరోసారి రుజువు అయ్యిం దని, ఎపిఐ ఐసి చైర్మన్ గా నియమి తులైన రామరాజు ను ఎమ్మెల్యే అంజిబాబు అభినం దించారు. టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, రాయలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు పందాలు పోటీలలో ప్రథమ బహుమతి పొందిన కోటనందూరు యువకుడు....

**అక్షర విజేత కోటనందూరు.**
అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, డి ఎర్రవరం గ్రామంలో నల్లగొండమ్మ తల్లి జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన గుర్రపు పందెం పోటీల్లో కాకినాడ జిల్లా, కోటనందూరు గ్రామానికి చెందిన పంపనబోయిన ముసలయ్య కుమారుడు లోవరాజు ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాడు. ఈ పోటీలో 16 మంది పాల్గొనగా ఒక నిమిషం 16 సెకండ్లలో గమ్యం చేరుకుని ప్రథమ స్థానంలో నిలువుగా నిర్వాహకులు 15 వేల రూపాయలు ప్రైజ్ మనీ, షీల్డ్ ఇచ్చారు. విజయం సాధించిన లోవరాజును కోటనందూరు ప్రజలు, రాజకీయ ప్రముఖులు, పలువురు అభినందనలు తెలియజేశారు. ముగింపు



# ప్రపంచ వృద్ధుల దినోత్సవం వృద్ధులకు బెడ్ షీట్ బ్రెడ్ పళ్ళు అందజేస్తున్న:- కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల. ప్రిన్సిపల్.

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని మంగళవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భం మరియు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు. స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ఆర్ రఘురామమూర్తి మరియు బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినీ విద్యార్థులు రామకృష్ణ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు బెడ్ సీట్లు, బ్రెడ్లు, పండ్లు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులతో అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మమేకమై వారి సాధక బాధకాలనువిని వారు వృద్ధాశ్రమంలో చేరడానికి వెనుకనున్న కారణాలను తెలుసుకొని వారి బాధలను సహృదయంతో విని వారిని ఓదార్చారు . పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని, ఆరోగ్యాన్ని గురించి సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమం మేనేజర్ సురేష్ కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బందికి మరియు విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ



కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యాపకులు బాబు, బాల నరసింహులు పరీషా, విజయ్ కుమార్ ,పరీషా, పాలరాజు, రఘు,లీలావతి, నాగమణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి కోదండరాములు దొడ్డ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి గాంధీ స్కూళ్లలో క్రీడలకు పాల్గొని విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాజు దంపతులు

**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండలం క్రీడాకారులకు దుస్తుల పంపిణీ మండలంలోని కేజీబీవీలో క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగలి రాజు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతడి భార్య పుష్పవతి 20 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ దుస్తులు ఇచ్చారు మీరందరూ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శిల్ప సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంజేపీ గురుకుల విద్యార్థులు ఎంపిక

**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హీరేహళ్ మండలం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ రామాంజనమ్మ సహకారంతో పాఠశాల సీనియర్ సహాయకులు సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు తెలుగు పాఠశాల సహాయకులు ఉరుకుందప్ప యుటిఎఫ్ మండల నాయకులు అధ్యక్షులు ఆర్ మోహన్ బాబు ప్రధాన కార్యదర్శి జి రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థుల టీం ప్రథమ స్థానంలో నిలిచి అక్టోబర్ 27వ తారీకు జరిగే జిల్లా సైన్స్ చెకుముకి పరీక్షకు ఎంపికైనట్లు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల యాజమాన్యానికి ఎంపికైనవిద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.హిరేహల్ ఉన్నత పాఠశాల సీనియర్ సహాయకులు నాగరాజు మడినహళ్లి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు వెంకోబ్ రావు గార్లు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ద్వారా జరిగే సైన్స్ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి తో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుంటారని పోటీ పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకమైన నైపుణ్యాలు పెంపొందించడానికి జనరల్ నాలెడ్జ్ మరియు కరెంట్ అఫైర్స్ విభాగాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన పాఠశాల టీం ఒకరికొకరు ఆలోచనలు పంచుకొని చర్చించుకుని సమాధానాలు కనిపెట్టే విధంగా ప్రశ్నాపత్రం ఉండడం వలన విద్యార్థుల్లోఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగించదానికి పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని సీనియర్ ఉపాధ్యాయులు వెంకొబ్ రావు తెలిపారు. ఈ పోటీ పరీక్షలకు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్స్ తరుపున డి .హీరేహల్ విద్యార్థుల టీం జడ్.పి.హెచ్.ఎస్ హెచ్, సిద్దాపురం విద్యార్థులు టీం. జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల టీం, జడ్.పి.హెచ్.ఎస్ సోమలాపురం పాఠశాల టీం జడ్.పి.హెచ్.ఎస్ మడినహళ్లి పాఠశాల టీం,కేజీబీవీ విద్యార్థుల టీం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని, సురేఖ, ముత్త మల్ వేనమ్మ తెలుగు పాఠశాల సహాయకులు జయరాం పీటీ లు సిద్దేశ్ దుర్గప్ప అశోక్ యోగేష్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ చెకుముకి పరీక్షలు జన విజ్ఞాన వేదిక అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ రాయదుర్గం తాలూకా నాయకులు జగదీష్ గారి నిర్వహణ లో జరగడం జరిగింది.



## మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలు ముగింపు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో మంగళవారం మండల స్థాయి సంబరాలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎంజి వీరన్న సి జగదీష్ మండల స్థాయి సైన్స్ ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలు దృక్పథం చిన్న వయసునుండే అలవర్చుకోవాలని తద్వారా ప్రగతి పెరుగుతుందని మూఢనమ్మకాల తొలగుతాయని చెప్పారు మండల స్థాయి విజేతలకు జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న జిల్లాస్థాయి సంబరాలు జరుగుతాయని తెలిపారు మండలాల నుండి విచ్చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాభవాని రాజేష్ కట్టయ్య రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాల మేధావి విద్యార్థులు

**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండల పరిధిలోని కళ్యం గ్రామం బాల మేధావి విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే సుజీఫ్ క్రీడా పోటీలు యందు. బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇందులో కబడ్డీ పోటీలకు హెచ్. ఈశ్వర్ మరియు బి.బాలునాయక్ ఎంపిక కాగా వాలీబాల్ పోటీలకు యస్.అనూష ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయి పోటీలకు బాల మేధావి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల బాల మేధావి యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.



### విశాఖ ఉక్కు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తున్నాయి.

### భీమవరంలో నిరసన దీక్షలు ప్రారంభం....

# విశాఖ ఉక్కు కోసం మరో పోరాటం తప్పదు....

### కార్మిక రైతు వ్యవసాయ కార్మిక విద్యార్థి యువజన మహిళా సంఘాలు పిలుపు....

**అక్షరవిజేత,భీమవరం:**
విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడు తున్నా యని సిఐటియు ఏఐటియుసి టియుసిసి నాయకులు దుయ్యబట్టారు.మంగళవారం ప్రకాశం చౌక్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కును ప్రైవేటీకరిం చవద్దు అంటూ నిరసన దీక్షలు ప్రారంభిం చారు.ఈ సందర్భం గా జెఎన్వి గోపాలం, కోణాల భీమారావు, దండు శ్రీనివాస రాజు మాట్లా డుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ను ప్రైవేటు పరం చేయబోము అని మీడియాలో ప్రకటిస్తూనే కార్మికులను తొలగించడం, ట్రాన్సఫర్ చేయడం చూస్తుంటే చాప కింద నీరులా ప్రైవేటీక రణ ప్రయత్నాలు చేస్తున్నారని అర్థమవు తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సొంత బలం ఉన్నప్పుడే చేయలేని పని ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం అండతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిచినవారు కూడా విశాఖ ఉక్కు విషయంలో ప్రత్యేక హెూదా విషయంలో నోరు మెదపలేకపోవడం దారుణ మని అన్నారు. దీనికి శ్రీవారు లడ్డూని అడ్డం పెట్టుకోవడం మరింత సిగ్గుచేటు అని అన్నారు. దేశంలోనే నవరత్నాలలో ఒకటిగా ఉన్న విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ కు తలమానికంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నా మంటూ హడావుడి చేస్తోంది కానీ ఉన్న పరిశ్రమని కాపాడుకోవడం కోసం ఏం ప్రయత్నం చేస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు పాలకులు మారి మాటలు చెప్పడం తప్ప




ఆచరణలో ప్రజలకు చేసేది ఏమీ కనిపించడం లేదని అన్నారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే ప్రజలు రోడ్డు మీదకు వచ్చి మరోసారి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాటం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు అధ్యక్షత వహించారు. నిరసన దీక్షలకు కాంగ్రెస్ భీమవరం నియోజక వర్గం ఇంచార్జ్ అంకెం సీతారాం, బీఎస్పీ సీనియర్ నాయకురాలు మువ్వల ఎస్తేరు రాణి మద్దతు తెలుపు తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లంకా కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, పట్టణ పేదల సంక్షేమ సంఘం నాయకులు ఎం వైకుంఠ రావు, సీతారాం ప్రసాద్ సిఐటియు నాయకులు మండసూరి బాబు, జి శిరీష్ కుమార్, ఇంజేటి శ్రీనివాస్, గోపాలకృ ష్ణంరాజు, చెల్లబోయి న వెంకటేశ్వరరావు, ఏఐటీ యూసీ నాయకులు చల్ల బోయిన రంగారావు, మల్లేశ్వర రావుఎం ఆంజనే యులు జిల్లా నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా

## చేస్తే చర్యలు తప్పవు ఎస్సై



**రామసముద్రం అక్టోబర్ 1 అక్షర విజేత.**
మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడు తూ మండలం లోని చెంబకూరులోని మూడు రోడ్డులో మంగళవారం రాత్రి ఇసుక ట్రిప్పర్ లో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడకి వెళ్లి ట్రిప్పర్ పట్టుకోవడం జరిగింది.ట్రిప్ప ర్ ని సీజ్ చేశామనితెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్ణయించిన రీచ్ ల ద్వారా ఇసుక తెచ్చుకోవచ్చుని ఎక్కడ పడితే అక్కడ ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీచ్ నుంచి వచ్చే వాహనాలకు రసీదు తప్పనిసరిగా ఉండాలన్నారు.ట్రిప్పర్ ఓనర్ గంగరాజు, డ్రైవర్ ప్రసాద్, బ్రోకర్ ప్రకాష్ మేస్త్రి వెంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దళిత నాయకుల హౌస్ అరెస్టులు మానుకోవాలి....

**అక్షరవిజేత,భీమవరం:**
పచ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం ఏలూరు పాడు గ్రామంలో జరిగిన ఫ్లెక్సీ వివా దంలో ఉండి ఎమ్మెల్యే రఘు రామ కృష్ణంరాజు బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు చేస్తున్న అందోళన కార్యక్ర మాల్లో జిల్లా నలుమూలలకు చెందిన దళిత నాయకులను హౌస్ అరెస్ట్ లు మానుకో వాలని దళిత నాయకులు పొలిసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. బహుజన జెఏసి కార్యా లయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావే శంలో దళిత నాయకులు మాట్లా డారు. గుమ్మపు సూర్యవ రప్రసాద్ రావు, తాళ్లూరి మధు,గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ దళిత సంఘా లు దళిత ప్రజలు ఏలూరు పాడు ఫ్లెక్సీ వివాదంపై శాంతియు తంగా ధర్నాలు ర్యాలీలు నిర్వహిస్తుంటే పోలీసులు దళిత ఉద్యమ నాయకులను హౌస్ అరెస్టులు చేయడం మంచిది కాదన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో త్వరలో పెద్ద ఎత్తున నిరసన శాంతి ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో కాటం స్టాన్లీ రాజు, మీసాల జయ రాజు, పట్టెం శుభకర్, దేవా రాజేష్, తాటిపాక శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

### ఐసిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్

**అక్షర విజేత, బుట్టాయగూడెం**
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం ప్రాజెక్టు పునరావాస గ్రామాలైన కోండ్రుకోట పంచాయతీ పరిధి పునరావాస గ్రామాల కాలనీలలో ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కల పంపిణీ నిర్వహించారు . ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పునరావాస గ్రామాలలో ప్రజలకు పెరటి వనాల పెంపకంపై ప్రోత్సాహం, పెరటి తోటల పెంపకంతో ఉపాధి కల్పించేందుకు ఓఎన్జిసి ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోండ్రుకోట పునరావాస గ్రామపంచాయతీ పరిధిలో వాడపల్లి, మాదాపురం, తెల్లవరం, గాజులగొంది, కొత్త మామిడిగొంది గిరిజన పునరావాస గ్రామాలలో 414 కాలనీలకు ,సాగిపాడు పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనేతర పునరావాస గ్రామాలైన సాగిపాడు, మాదాపురం, వాడపల్లి, తెల్లవరం ,గాజులగొంది, కొత్త మామిడిగొంది గ్రామాలలో 208 మంది కాలనీలకు మొత్తం మీద 622 కాలనీలకు కొబ్బరి మామిడి సపోటా మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి రాజమండ్రి కేజీ పీజీ బేషన్ మేనేజర్ కే కరవనన్, చీఫ్ జనరల్ మేనేజర్ టీవీఎస్ ప్రసాద్ , మేనేజర్ పాల జైవార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కేహి కెమోస్ , చీఫ్ జియాలజిస్ట్ కే ముత్తయ్య, కొండ్రుకోట సర్పంచ్ పైదా నాగరాజు , తూటిగుంట సర్పంచ్ కుండల భద్రం,






కోండ్రుకోట ఉపసర్పంచ్ కొత్తపల్లి చిన్నబాబు, తూటిగుంట వార్డ్ మెంబర్ ఆదిలక్ష్మి , గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓఎన్జిసి అధికారులు పెరటి మొక్కల పెంపకం ఆవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.